క్లుప్తంగా

నియామకం



రేగొండ(కొత్తపల్లిగోరి): కొత్తపల్లిగోరి మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడిగా హమీద్ ఎన్నిక య్యారు. ఈ మేరకు మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి సోమవారం నియామక పత్రం అందజేశారు. ఈ కార్యక్ర మంలో మండల యూత్ అధ్యక్షుడు పకిడే కిర ణ్, కొత్తపల్లిగోరి టౌన్ అధ్యక్షుడు రఘుసాల తిరుపతి, గండ్ర యువసేన అధ్యక్షుడు సుమ న్, గ్రామ యూత్ అధ్యక్షుడు భిక్షపతి, నాయ కులు నీలాంబరం, కానుగంటి శ్రీనివాస్, అశోక్, ఐలయ్య, సంతోష్, శంకర్, కమలాక ర్, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయాల్లో భక్తుల పూజలు

మల్హర్: కార్తీక మాస మొదటి సోమవారం సం దర్భంగా మండలంలోని మల్లారం శివ పం చాయతన సహిత భక్తాంజనేయ స్వామి దేవాలయంలో మహా శివుడికి భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకుడు శ్యామ్‌సుందర్ శర్మ ఆధ్వర్యం లో భక్తులు లఘున్యాస పూర్వక పంచామృత అభిషేకం, బిల్వ దళాలతో అర్చన నిర్వ హించారు.

వెంకటాపురం(కె): మండల కేంద్రంలోని శివాలయం సోమవారం భక్తులతో కళకళ లాడింది. కార్తీక మాసంలో తొలి సోమవారం కావడంతో భక్తులు పెద్ద ఎత్తున ఆలయానికి తరలివచ్చారు. తెల్లవారు జామునుంచే మహిళలు ఆలయానికి వచ్చి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో, ఉసిరి చెట్టు, రావి చెట్టు వద్ద దీపాలను వెలగించారు. ఆలయా నికి వచ్చే భక్తులకు అసౌకర్యం కలుగకుండా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్ని రకాల ఏర్పాట్లు చేశారు.

'అక్రమ వసూళ్లకు పాల్పడలేదు'

కాటారం: దళితబంధు విషయంలో ఎలాంటి అక్రమ వసూళ్లకు పాల్పడలేదని ప్రతిపక్షాలకు సంబంధించిన అగ్రవర్ణాల నాయకులు తనపై కుట్రలు పన్నుతున్నారని మాలమహానాడు జిల్లా అధ్యక్షుడు భూపెల్లి రాజు అన్నారు. కాటారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో రాజు మాట్లాడారు. దళితబంధు విషయంలో దళితుల నుంచి తాను అక్రమ వసూళ్లకు పాల్పడినట్లు మావోయిస్టులు విడుదల చేసిన లేఖను ఖండి స్తున్నట్లు పేర్కొన్నారు. ఒక దళితుడిని అయిన తాను తన వర్గానికి చెందిన ప్రజల వద్ద వసూ ళ్లకు ఎలా పాల్పడుతానని అన్నారు. దళితబం ధు వసూళ్లకు తనకు ఎలాంటి సంబంధం లేదని రాజు అన్నారు. త్వరలో వాస్తవాలు బయటకు వస్తాయని కుట్రలకు పాల్పడు తున్న వారి బాగోతం బయటపెడుతానని హెచ్చరించారు.

ఆరు లీటర్ల గుడుంబా పట్టివేత

కాళేశ్వరం: మహదేవపూర్ మండలం బొమ్మా పూర్ గ్రామంలో తోడే లక్ష్మి ఇంట్లో తనిఖీ చేసి ఆరు లీటర్ల గుడుంబాను పట్టుకున్నట్లు ఎస్సై పవన్‌కుమార్ సోమవారం తెలిపారు. గుడుం బాను ఇంట్లో అక్రమంగా నిల్వ ఉంచి విక్రయి స్తున్నారనే సమాచారం మేరకు తనిఖీలు చేయగా గుడుంబా లభించినట్లు తెలిపారు. గుడుంబాను సీజ్ చేసి ఆమెపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై వెల్లడించారు.

ఇద్దరికి గాయాలు

కాళేశ్వరం : జాతీయ రహదారి 353(సీ)పై ఏర్పడ్డ గుంతల్లో బైక్ అదుపు తప్పి బోల్తాప డిన ఘటనలో ఇద్దరికి గాయలయ్యాయి. స్థానికుల వివరాల ప్రకారం.. మహదేవపూర్ మండల కేంద్రంలోని అయ్యప్పస్వామి ఆలయ ప్రధాన రహదారి గుండా పెద్దాపూర్ గ్రామానికి చెందిన గట్టు సమ్మయ్య, రాపర్తి శ్రీనివాస్ కలిసి బైక్‌పై మహదేవపూర్ నుంచి ఇంటికి వెళ్తున్నారు. అయ్యప్ప టెంపుల్ వద్ద జాతీయ రహదారిపై ఏర్పడ్డ గుంతల కారణం గా బైక్ ఒక్కసారిగా అదుపు తప్పి బోల్తా కొట్టి కింద పడ్డారు. దీంతో బైక్‌పై వెళ్తున్న ఇద్దరికి స్వల్ప గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు క్షతగాత్రులను మండల కేంద్రం లోని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. జాతీయ రహదారిపై భారీ గుంతల కారణం గా అనేక ప్రమాదాలు జరుగుతున్నా ఎన్‌హెచ్ అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికు లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

నిధుల మంజూరుపై హర్షం

భూపాలపల్లి రూరల్: గతేడాది వరద బీభత్సా నికి భూపాలపల్లి మండలంలోని మోరంచప ల్లి ఎత్తిపోతల పథకం ట్యాంకు, మోటార్లు దెబ్బతిన్నాయి. మరమ్మతుల కోసం దీంతో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు చొరవ తో ప్రభుత్వం రూ.34.20 లక్షలు నిధులు మంజూరు చేయించడంపై మోరంచపల్లి గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇచ్చిన హామీ ప్రకారం నిధుల మంజూరుకు కృషి చేసిన ఎమ్మెల్యేకు గ్రామస్తుల తరఫున కృత జ్ఞతలు తెలుపుతున్నామని మార్కెట్ మాజీ చైర్మన్ చాడ రఘునాథరెడ్డి తెలిపారు.

కాల్వ నిండా ముళ్లపొదలే..





టేకుమట్లలో చెట్లతో నిండి ఉన్న ఎస్సారెస్పీ డీబీఎం 16 కాల్వ

మరమ్మతుకు నోచుకోని ఎస్సారెస్పీ డీబీఎం 16 కాల్వ

- చివరి ఆయకట్టు వరకు అందని నీరు
- ఇబ్బందులు పడుతున్న రైతులు

టేకుమట్ల: ఎస్సారెస్పీ డీబీఎం 16 కాల్వ మండలం లోని ఆరెపల్లి నుంచి చివరి ఆయకట్టు అయిన కుం దనపల్లి వరకు కొనసాగుతోంది. 4 దశాబ్దాల క్రితం నిర్మించిన కాల్వకు 1999లో సిమెంట్‌తో పున ఃనిర్మించారు. గతంలో మండలంలోని ఆరెపల్లి, దుబ్యాల, కుందనపల్లి, గుమ్మడవెల్లి, బండపల్లి, వెల్లంపల్లి రైతులకు సాగునీటికి ఎలాంటి ఇబ్బంది లేకుండా వానాకాలం, యాసంగి సీజన్‌లో పం టలను పండించుకుంటున్నారు. కానీ కొన్ని సంవ త్సరాలుగా కాల్వను పట్టించుకుక పోవడంతో ముళ్ల పొదలతో నిడుకుంది. చివరి ఆయకట్టు వరకు సాగు నీరు అందక రైతులు తీవ్ర ఇబ్బందులు పడు తున్నారు. డీబీఎం 16 కాల్వ కింద మండలంలోని పలు గ్రామాల్లో దాదాపు 200 ఎకరాల వరకు సాగు అయ్యేది. కాని ప్రస్తుతం ముళ్లపొదలు నిండుకోని నీరు రాకపోవడంతో పలు గ్రామాల రైతులు యాసంగిలో భూములను సాగు చేయకుండా వదిలేస్తున్నారు.

బూజునూరు నుంచి కుందనపల్లి వరకు..

ఎస్సారెస్పీ డీబీఎం 38 ప్రధాన కాల్వ నుంచి కరీం నగర్ జిల్లా జమ్మికుంట మండలంలోని బూజునూరు మీదుగా ఎస్సారెస్పీ డీబీఎం 16 కాల్వ ప్రారంభమవుతోంది. మొగుళ్లపల్లి మండలం లోని పర్లపల్లి, కోమటిపల్లి, ఇప్పలపల్లి నుంచి టేకు మట్ల మండలంలోని ఆరెపల్లికి చేరుకుని అక్కడి నుంచి చివరి ఆయకట్టు అయిన మండలంలోని కుం దనపల్లికి చేరుకుంటుంది. ఈ కాల్వ కింద పంట భూములతో పాటు చెరువులు సైతం ఉండడంతో అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి కాల్వ మరమ్మతుకు నిధులు కేటాయించి సాగు నీటి సమ స్యకు పరిష్కరించాలని రైతులు కోరుకుంటున్నారు.

మరమ్మతు చేపట్టాలి



నాకు ఆరెపల్లి శివారులో 6ఎకరాల భూమి ఉంది. కాల్వ కింద రెండెకరాల భూమి సాగు అవుతోంది. కొన్ని సంవత్సరాలుగా కాల్వలో పిచ్చి చెట్లు పెరిగిపో వడంతో నీరు సరిగా రాక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దీంతో పూర్తి స్థాయిలో నీళ్లు రాక పంటలకు సరిగా నీళ్లు అందడం లేదు. ఇప్పటికైనా కాల్వలో చెట్లను తొలగిస్తే రైతులకు మేలు జరుగుతుంది.

- గువ్వాడి లక్ష్మణ్, రైతు ఆరెపల్లి

మాటు కాల్వలు మాయం



ఎస్సారెస్పీ డీబీఎం 16 కాల్వ ఆధారిత భూములకు మాటు కాల్వల ద్వారా సాగు నీరందేది. కానీ రెవెన్యూ అధికారుల పర్యవేక్షణ లోపించడం వల్ల మాటు కాల ్వలు మాయం అయ్యాయి. కాల్వల భూములను సైతం రైతులు కబ్జా చేసి కాల్వ లేకుండా చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందిం చి కాల్వను మరమ్మతు చేసి మాటు కాల్వలను పునరుద్ధరించి రైతులందరికీ సాగు నీరు అందేలా కృషి చేయాలి.

- బట్టల మొగిళి, రైతు గుమ్మడవెల్లి

ఉపాధ్యాయురాలిపై చర్య తీసుకోవాలి



ప్రిన్సిపాల్‌తో మాట్లాడుతున్న నాయకులు

గణపురం: మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ లోని ఉపాధ్యాయురాలు కొద్ది రోజులుగా విద్యా ర్థినులను బొట్టు పెట్టుకొని వచ్చిన, పూలు పెట్టు కున్న, జడలకు రిబ్బన్లు కట్టుకొని వచ్చిన, చేతులకు హిందూ దారాలు కట్టుకొని వచ్చిన ఇబ్బందులకు గురి చేస్తూ అవమాన పరుస్తుందని బీజేవైఎం కళాశాల రాష్ట్ర విభాగం కన్వీనర్ మంద మహేష్ పేర్కొన్నారు. సోమవారం బజరంగ్‌దళ్, ఏబీవీపీ, శ్రీరామ యువజన సంఘం సభ్యులతో కలసి మోడల్‌స్కూల్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా మహేశ్ మాట్లాడుతూ.. విద్యార్థునులను ఇబ్బందు లకు గురిచేస్తూ హిందూ ధర్మాన్ని అవమానిస్తున్న ఉపాధ్యాయురాలిపై అధికారులు చర్య తీసుకోవాల న్నారు. ఈ విషయంపై పాఠశాల ప్రిన్సిపాల్‌ను వివరణ కోరినట్లు తెలిపారు. కాగా, ప్రిన్సిపాల్ ఆ ఉపాధ్యాయురాలిని పిలిచి అడగడంతో అయితే తప్పేంటి అని వితండవాదం చేసిందన్నారు. దీంతో తాము డీఈఓకు ఫోన్‌లో వివరించగా స్పందించిన ఆయన ఎంఈఓ ఉప్పలయ్యను విచారణ చేప ట్టాలని ఆదేశించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో నాయకులు మాదాసు మొగిళి, తాళ్లపెల్లి గోవ ర్ధన్ గౌడ్,బూర రాజ్‌గోపాల్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

పత్రాలు లేని వాహనాలను సీజ్ చేయాలి



వాహనాలను తనిఖీ చేస్తున్న పోలీసులు

చిట్యాల: అనుమతి పత్రాలు లేకుండా వాహనాలు నడిపితే సీజ్ చేయాలని సీఐ మల్లేష్ అన్నారు. సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో చిట్యాల, మొగుళ్లపల్లి ఎస్సైలకు వాహన తనిఖీలపై తగు జాగ్రత్తలు వివరించారు. అనంతరం మండలకేం ద్రంలో శివాజీ సెంటర్ వద్ద వాహనాలను తనిఖీ చేశారు. అందులో భాగంగా ఐదుగురిపై డ్రంకెన్ డ్రైవ్ , సరైనా అనుమతి పత్రాలు లేకుండా నడుపు తున్న పది వాహనాలకు చలానా విధించారు. మరోసారి రోడ్డుపై అనుమతి లేని వాహనాలను నడిపితే వాహనాలు సీజ్ చేస్తామని హెచ్చరించారు. అలాగే చిన్న పిల్లలకు వాహనాలను ఇవ్వరాదని పేర్కొన్నారు. అలాగే మద్యం తాగి వాహనాలను నడపరాదని అన్నారు. కార్యక్రమంలో ఎస్సైలు శ్రావన్‌కుమార్, అశోక్, ఎండి. శాభాన్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

తప్పుగా ఉన్న కులం పేరును సవరించాలి



అదనపు కలెక్టర్ విజయలక్ష్మికి వినతి పత్రం ఇస్తున్న నేతకాని సంఘం నాయకులు

భూపాలపల్లి రూరల్: కుల జనగణన ఫాంలో సీరియల్ నంబర్‌లో 40 నేతకాని కులానికి బదు లుగా నేతని అని అచ్చు తప్పు పడిందని దీన్ని సవ రించాలని కోరుతూ తెలంగాణ నేతకాని మహర్ హక్కుల పరిరక్షణ సంఘం సీనియర్ నాయకులు చల్లూరి సమ్మయ్య సోమవారం కలెక్టర్ కార్యాయ లంలోని జిల్లా కుల జనగణన సర్వే నోడల్ అధికారి విజయలక్ష్మికి వినతి పత్రం అందించారు. కార్యక్ర మంలో భీమ్ సైనికుల రాష్ట్ర అధ్యక్షులు జవాజి తిరుపతి మాట్లాడుతూ ప్రభుత్వ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి సవరణ జరిగేటట్టుగా చర్యలు తీసుకోవాలని కోరారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో సంఘం అనుబంధ సంఘాల నాయకులు గజ్జె రాజ్ కుమార్, గోగుల మదన్ మోహన్, గుమస భూమయ్య, రాజేష్, సరేష్, రమేష్, భిక్షపతి, సాగర్, మనోహర్ తదితరులు ఉన్నారు.

దేశంలో బీజేపీకి అత్యధిక సభ్యత్వం



బీజేపీ నాయకులతో కీర్తిరెడ్డి

భూపాలపల్లి రూరల్: దేశంలో అత్యధిక సభ్యత్వం ఉన్న పార్టీ బీజేపీ అని, భూపాలపల్లి నియో జకవర్గంలో సభ్యత్వాన్ని విరివిగా చేయాలని పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి చందుపట్ల కీర్తిరెడ్డి అన్నారు. భూపాలపల్లి పట్టణం లోని 7వ వార్డు 2 క్వార్టర్స్‌లో సోమవారం బీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కంబాల రాజయ్య ఆధ్వర్యంలో బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం జరిగింది. అనంతరం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కీర్తిరెడ్డి బీసీ మోర్చా నాయకులకు సభ్యత్వం పెరు గుదలపై దిశా నిర్దేశం చేశారు. సమావేశానికి రాష్ట్ర నాయకులు, జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షుడు జగ్గయ్య కిరణ్‌కుమార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సాంబశివరావు, బీసీ మోర్చా పట్టణ అధ్యక్షులు నాంపల్లి కుమార్, నాయకులు చెక్క శంకర్, దుప్పటి భద్రన్న, ప్రణయ్, బాబు తదితరులు పాల్గొన్నారు.

నేడు వాహనాలకు వేలం

భూపాలపల్లి రూరల్: జిల్లా కేంద్రంలోని ఎక్సైజ్ స్టేషన్ ఆవరణలో వివిధ కేసుల్లో పట్టుబడిన వాహ నాలకు నేడు(మంగళవారం) ఉదయం వేలం వేయ నున్నట్లు ఎక్సైజ్ సీఐ రమ్యారెడ్డి సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వేలంలో పాల్గొనే వారు 50శాతం సొమ్మును డిపాజిట్‌గా ముందస్తుగా చెల్లించాలన్నారు. మిగిలిన మొత్తాన్ని వాహనం పొందిన తరువాత అదే రోజు చెల్లించవల్సి ఉం టుందన్నారు. వాహనం తీసుకున్న వారు జీఎస్టీని అదనంగా చెల్సించాల్సి ఉంటుందన్నారు. ఆసక్తి గల వారు వేలంలో పాల్గొనాలని సూచించారు.

అభివృద్ధిని ఓర్వలేక ఆరోపణలు



మాట్లాడుతున్న నాయకులు

కాటారం: కాంగ్రెస్ ప్రభుత్వం, మంత్రి శ్రీధర్‌బాబు ఆధ్వర్యంలో మంథని నియోజకవర్గంలో జరుగు తున్న అభివృద్ధిని ఓర్చుకోలేక బీఆర్ఎస్ నాయకు లు అసత్య ఆరోపణలకు పాల్పడుతున్నారని కాం గ్రెస్ మండల అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య పేర్కొన్నారు. మండల కేంద్రంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో జరిగిన సంఘటనను బీఆర్ఎస్ నాయకులు రాజకీయం చేయాలని చూస్తున్నారని ఆరోపించారు. మండల వైద్యాధికారిణి తన సొంత మండలానికి చెందిన ప్రజలకు సేవ చేయాలని ఇక్కడికి వచ్చారని తెలి పారు. స్థానికంగా ప్రజలకు అందుబాటులో ఉం టూ నిరంతర వైద్యసేవలు అందిస్తున్నారని ఏదో సంఘటన జరిగితే రాజకీయం చేయాలని చూడ టం శోచనీయం అన్నారు. ఓ దళిత మహిళ వైద్యు రాలిపై బీఆర్ఎస్ నాయకులు కక్ష కట్టి ఇలాంటి చర్యలకు పాల్పడటం సరికాదన్నారు. జిల్లా కేంద్రం లో బీఆర్ఎస్ నాయకులు చేసిన అసత్య ఆరోప ణలను వెనక్కి తీసుకోవాలని అన్నారు. ఈ సమావే శంలో యూత్ అధ్యక్షుడు చీమల సందీప్, నాయకు లు గద్దె సమ్మిరెడ్డి, చీర్ల తిరుపతిరెడ్డి, భూపెల్లి రాజు, అంగజాల అశోక్, చిటూరి మహేశ్, కామిడి వెంకట్‌రెడ్డి, బ్రహ్మారెడ్డి, మాధవరెడ్డి, సుందిళ్ల ప్రభు దాస్, కిరణ్, శ్రీకాంత్, నరేశ్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

మోసం చేస్తే క్షమించేది లేదు



చిట్యాల: సీసీఐ కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే గండ్ర



భూపాలపల్లి రూరల్: దుస్తులు అందజేస్తున్న ఎమ్మెల్యే, సభ్యులు

- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

చిట్యాల: అరుగాలం కష్టపడి పండించిన పం టలను కొనుగోలు సెంటర్లకు తీసువచ్చిన రైతు లను మోసం చేస్తే ఎంతటి వారినైనా క్షేమించేది లేదని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణారావు అన్నారు. సోమవారం మండలంలోని శాంతినగర్ లోని అంజనేయ అగ్రో ఇండస్ట్రీస్‌లో సీసీఐ పత్తి కొనుగోలు సెంటర్, మండలంలోని కై లాపూర్ శివారులో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీబాలము రగన్ కాటన్ ఇండస్ట్రీస్‌తో పాటు సీసీఐ పత్తి కొను గోలు సెంటర్లను ఆయన ప్రారంభించారు. అనం తరం శ్రీ బాలమురగన్ కాటన్ ఇండస్ట్రీస్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లా డుతూ.. అభివృద్ధి కోసం నియోజకవర్గ పరిధి మం డలాల్లోని ప్రభుత్వ భూమిలో పత్తి ఇండస్ట్రీస్ నిర్మిం చడానికి ఎవరైనా ముందుకు వస్తే వారికి అన్ని విధాలుగా సహకరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో చిట్యాల, భూపాలపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్లు గుమ్మడి శ్రీదేవి సత్యం, గుంటోజు కిష్టయ్య, చిట్యాల, టేకుమట్ల మాజీ జెడ్పీటీసీలు ఓరం సమ్మయ్య, పులి తిరుపతిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు గూట్ల తిరుపతి, జిల్లా ప్రధాన కార్యదర్శి ముకిరాల మధువంశీకృష్ణ, జిల్లా మండల నాయకు లు ఎస్ఎస్ఆర్, నర్సింగరావు, దొడ్డి కిష్టయ్య, చిలుకల రాయకొంరు, బుర్ర లక్ష్మన్, బుర్ర శ్రీనివాస్, బోట్ల రవి, రఫీ పాల్గొన్నారు.

పేద ప్రజలకు అండగా కాంగ్రెస్

నిరుపేదలకు అండగా కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు ఉంటుందని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాల యంలో 49 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మీ, షాదీముభారక్ చెక్కులను అందజేశారు. ఈ కార్య క్రమంలో తహసీల్దార్ హేమ, ఎంపీఓ రామకృష్ణ, మార్కెట్ కమిటీ చైర్మన్ గుమ్మడి శ్రీదేవిసత్యం తదితరులు పాల్గొన్నారు.

శరవేగంగా అభివృద్ధి

భూపాలపల్లి రూరల్: శరవేగంగా అభివృద్ధి చెందు తున్న పట్టణం ఏదైనా ఉందంటే అది భూపాలపల్లి పట్టణమని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో సోమ వారం జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాల యంలో మున్సిపల్ సిబ్బందికి దుస్తులతో పాటు దుప్పట్ల పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరై సిబ్బందికి దుస్తు లు, దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు, ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ ఐయిత ప్రకాశ్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ రాజేశ్వర్, రెడ్‌క్రాస్ సొసైటీ సభ్యులు వైద్యులు శ్రీనివాస్, కిర ణ్, రామకృష్ణ, కౌన్సిలర్లు దాట్ల శ్రీనివాస్, ముం జాల రవీందర్, నాయకులు దేవన్, కొమురయ్య, రాజేందర్, కిషన్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

అంబేద్కర్ సెంటర్ పరిసర ప్రాంతాల పరిశీలన

భూపాలపల్లి పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ నుంచి సుభాష్ కాలనీకి వెళ్లే మెయిన్ రోడ్డును పం చాయతీ రాజ్ అధికారులతో కలిసి ఎమ్మెల్యే సత్య నారాయణ రావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. సరైన డ్రెయినేజీ వ్యవస్థ లేని కారణంగా మురుగు నీరు రోడ్డు వెంట పారడంతో స్థానికులు ఇబ్బంది పడు తున్న విషయాన్ని స్థానిక వ్యాపారులు ఎమ్మెల్యే దృ ష్టికి తీసుకువచ్చారు. సమస్యలను విన్న ఎమ్మెల్యే త్వరితగతిన పెండింగ్‌లో ఉన్న రోడ్డు విస్తరణ, డ్రెయినేజీ కాల్వల నిర్మాణ పనులను పూర్తి చేయా లని సంబంధిత అధికారులకు సూచించారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

రేగొండ: ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో 43 కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ.. కల్యాణలక్ష్మి, షాదీముభారక్ పథకాలు పేదలకు వరంలాంటివ న్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్వేత, ఎం పీడీఓ వెంకటేశ్వరరావు, భూపాలపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ కిష్టయ్య, పీఏసీఎస్ చైర్మన్ నడిపల్లి వెంకటేశ్వరరావు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

వినతిపత్రం అందజేత

రేగొండ, కొత్తపల్లిగోరి మండలాలలోని అంగన్ వాడీ టీచర్లు సామాజిక ఆర్థిక సర్వేలో తమను భాగ స్వామ్యులను చేయాలని ఎమ్మెల్యే గండ్ర సత్య నారాయణరావుకు సోమవారం వినతి పత్రం అంద జేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామంలో జరిగే ప్రతీ సర్వే, గ్రామసభ, బీఎల్ఓ డ్యూటీ, ఎలక్షన్ డ్యూటీలో పాల్గొంటున్నామ న్నారు. సామాజిక ఆర్థిక సర్వే కోసం ఒక రోజు ట్రెనింగ్ ఇచ్చి, తరువాత ఎస్‌జీటీ టీచర్లకు అప్ప జెప్పి తమకు అవమానపరిచారన్నారు. ఈ కార్యక్ర మంలో అంగన్‌వాడీ టీచర్లు రజిత, సునీత, మలత, సుజాత, మాధవి, శ్రీలత, విజయ పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్‌ల ముందస్తు అరెస్ట్



పోలీసులు అరెస్టు చేసిన మాజీ సర్పంచ్‌లు

టేకుమట్ల: పాత బకాయిలను విడుదల చేయాలని కోరుతూ సోమవారం చేపట్టిన చలో హైదరాబాద్ కార్యక్రమానికి ముందస్తుగా మాజీ సర్పంచ్‌లను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్‌లు మాట్లాడుతూ.. గత ప్రభుత్వ హయాం లో పని చేసిన పనులకు గానూ ఒక్కొక్కరికి సుమారు రూ.10 లక్షలకు పైగా పెండింగ్‌లు ఉన్నా యన్నారు. బిల్లుల కోసం చేపట్టిన చలో హైద రాబాద్ కార్యక్రమాన్ని నిర్వీర్యం చేసేందుకు ముం దస్తు అరెస్టులు చేయడం సరైంది కాదన్నారు. ఇప్ప టికైనా ప్రభుత్వం స్పందించి పెండింగ్ బిల్లులను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అరెస్టు అయిన వారిలో చదువు మహేంద ర్, గునిగంటి మహేందర్, బిల్లకంటి ఉమేందర్ రావు, పండుగ శ్రీను, ఉద్దమారి మహేష్‌యాదవ్, తదితరులు ఉన్నారు.

ధర్నాను విజయవంతం చేయండి



ధర్నా కరపత్రాలను అందజేస్తున్న తపస్ నాయకులు

రేగొండ : ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ధర్నా దీక్షలో భాగంగా జిల్లా కేంద్రంలో మంగళ వారం ధర్నా నిర్వహిస్తున్నట్లు టీపీయూస్ జిల్లా అధ్యక్షుడు ములుకల్ల తిరుపతి తెలిపారు. రేగొండ, కొత్తపల్లిగోరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని ఉపాధ్యాయులను ధర్నా కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులకు నాలుగు డీఏలు చెల్లించాలని, పీఆర్సీని ప్రకటించాలని, సీపీ ఎస్ రద్దు, 317 జీఓ బాధిత ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని, అన్ని రకాల పెండింగ్ బిల్లును వెంటనే చెల్లించాలని ధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకట రామిరెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ధర తగ్గించాలని వినతి



వెంకటాపురం(కె): హార్వెస్టర్ల ద్వారా వరి కోసినందుకు నిర్దిష్టమైన ధర నిర్ణ యించాలని కోరుతూ.. సోమవారం ఆదివాసీ నవ నిర్మాణ సేన ఆధ్వర్యం లో తహసీల్దార్ లక్ష్మీరాజయ్యకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎఎస్ఎస్ మండల ఉపాధ్యక్షుడు కుం జా మహేశ్ మాట్లాడుతూ.. వరి కోత యంత్రాలకు నిర్దిష్టమై ధర నిర్ణయించక పోవటంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ప్రస్తుతం ఎకరానికి టైర్ల మిషన్‌కు రూ.2600, చైన్ మిషన్‌కు రూ.3500 తీసుకుంటున్నారని అన్నారు. ధరలు తగ్గించి రైతులకు న్యాయం చేసేలా అధికారులు చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు నారాయణ, బాబు, తదితరులు ఉన్నారు.

గురుకులంలో చోరీ

కాటారం: మండలకేంద్రంలోని గిరిజన సంక్షేమ గు రుకుల బాలుర పాఠశాలలో చోరీ జరిగిన ఘటన ఆలస్యంగా సోమవారం వెలుగులోకి వచ్చింది. పో లీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆదివారం అర్ధ రాత్రి సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు పాఠ శాలకు చెందిన ఓ గది తాళం పగలగొట్టి టీవీని దొంగలించారు. దాని విలువ సుమారు రూ. 66 వే లు ఉంటుందని పోలీసులకు పాఠశాల వైస్ ప్రి న్సిపాల్ రాజేందర్ ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై అభినవ్ తెలిపారు.